**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

నిరంతర వార్తా ప్రవాహం

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 02 | సంచిక : 363 | గురువారం, మార్చి 28, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల : 2



## ఢిల్లీ బయలుదేరిన సీఎం రేవంత్‌రెడ్డి

### సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిసేపటి క్రితమే హైదరాబాద్ నుంచి ఢిల్లీ బయలుదేరారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ వెళ్లారు. లోక్‌సభ అభ్యర్థుల తుది జాబితాపై కాంగ్రెస్ అధిష్ఠానంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు చర్చలు జరుపుతారని సమాచారం. ఇక రాష్ట్రంలోని మొత్తం 17 ఎంపీ స్థానాలకు గాను ఇప్పటికే 9 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసింది. మిగిలిన 8 స్థానాలకు నేడు చర్చల అనంతరం అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

## నామినేషన్లకు ఇంకా సమయం ఉంది... నీకు దమ్ముంటే మనమిద్దరం పోటీ చేద్దాం: కేటీఆర్

**మల్కాజ్‌గిరిలో పోటీ చేద్దామంటే రేవంత్ రెడ్డి స్పందించడం లేదన్న కేటీఆర్**

**రేవంత్ రెడ్డి మోదీ మనిషా? లేక రాహుల్ మనిషా? అర్థం కావడం లేదని ఎద్దేవా**

**ఈటల రాజేందర్ మంచి డైలాగ్స్ కొడతాడు... నమ్మి ఓటు వేయవద్దని వ్యాఖ్య**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే మల్కాజ్‌గిరిలో పోటీ చేద్దాం రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. బీఆర్ఎస్‌కు దమ్ముంటే ఒక్క సీటైనా గెలవాలని ఈ మధ్య రేవంత్ రెడ్డి సవాల్ చేస్తున్నారని... అక్కడా ఇక్కడా ఎందుకు? ఆయన సిట్టింగ్ మల్కాజ్‌గిరిలోనే ఇద్దరం పోటీ చేద్దామని తాను చెబితే ఉలుకుపలుకు లేదని విమర్శించారు. నామినేషన్లకు ఇంకా సమయం ఉందని... ఆయనకు దమ్ముంటే చెప్పాలని... పోటీ పడదామన్నారు. ఆయనకు నరుకుడు... ఉరుకుడు తప్ప ఏదీ చేతకాదని ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు తిట్టుకుంటున్నార న్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. అసలు రేవంత్ రెడ్డి... మోదీ మనిషా? లేక రాహుల్ గాంధీ మనిషా? అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి వేసే ప్రతి ఓటు మోదీకి వేసినట్లే అవుతుందన్నారు. లోక్ సభ ఎన్నికల తర్వాత ఆయన బీజేపీలో చేరడం ఖాయమని జోస్యం చెప్పారు.

**ఈటల రాజేందర్ మంచి డైలాగ్స్ కొడతాడు**

ఈటల రాజేందర్ మంచి డైలాగ్స్ కొడతాడని అవి చూసి ఓట్లు వేయవద్దని మల్కాజ్‌గిరి ఓటర్లను కేటీఆర్ కోరారు. గత పదేళ్లలో ప్రధాని మోదీ ఏం చేశారో ఈటల చెప్పాలని నిలదీశారు. ఈటల తాను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లుగా భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన నాయకులే ఇక్కడ పోటీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ విషం చిమ్ముతుంటే, కాంగ్రెస్ అబద్ధాల మాటల మధ్య ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు పక్కకు పోయి ఆరు గారడీలు తెరపైకి వచ్చాయన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 10 లక్షల మంది ఫోన్లను ట్యాపింగ్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని... అందులో వాస్తవం లేదన్నారు. ఒకరిద్దరి ఫోన్లు ట్యాపింగ్ చేసి ఉండవచ్చునని... అవి దొంగపనులు చేసేవారివి అనుకుంటానని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై దమ్ముంటే విచారణ జరిపించుకోవాలని సవాల్ చేశారు. రేవంత్ రెడ్డి ఓ లీకువీరుడన్నారు.




## మండుతున్న ఎండలు.. తెలంగాణలో ఆరెంజ్ అలర్ట్!

హైదరాబాద్: తెలంగాణలో ఎండలు దంచికొడుతున్నాయి. మార్చి చివరి వారంలోనే భానుడు చుక్కలు చూపిస్తున్నాడు. ఇక, ఈ ఏడాదిలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్ జిల్లాలో నమోదయ్యాయి. రికార్డు స్థాయిలో మంగళవారం 42.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు, జైనథ్ మండలాల్లో మంగళవారం గరిష్ఠంగా 42.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. బేల మండలం చప్రాలలో 42.1 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు అయ్యింది. ఇక?, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో 42 డిగ్రీలు నమోదైంది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో 40.8 డిగ్రీల నుంచి 42.3 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు.. రానున్న మూడు రోజులు కూడా సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. కాగా.. రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళికా సంస్థ ఎండల పెరుగుదలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ 'ఆరెంజ్' హెచ్చరికలను జారీచేసింది. ఎండలో పనిచేసేవారు, మధ్యాహ్నం పూట ప్రయాణాలు చేసేవారు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలు సైతం ఎండలో తిరగరాదని హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా.. పలుచోట్ల వర్షం కురిసినట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.




## చిన్నాన్నను చంపారు.. నాపై బురద జల్లేందుకు నా చెల్లెమ్మల్ని తీసుకొచ్చారు

వైఎస్సార్, : ప్రజల మద్దతు లేని చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా ప్రొద్దుటూరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. తన వాళ్లనే చంద్రబాబు తన మీద ఉసిగొల్పుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కుట్రలు, మోసాలు చేయడంలో చంద్రబాబుకి 45 ఏళ్ల అనుభవం ఉంది. వివేకా చిన్నాన్నను అన్యాయంగా అతిదారుణంగా చంపారు. ఆ హంతకులెవరో ఆ దేవుడికి, ఈ జిల్లా ప్రజలకు తెలుసు. చంపిన హంతకుడు ఆ విషయాన్ని చెప్పుకుంటూ బహిరంగంగా తిరుగుతున్నాడు. ఆ హంతకుడికి మద్దతు ఎవరిస్తున్నారో అంతా చూస్తున్నారు. ఆ చంపినోడు ఉండాల్సింది జైల్లో. కానీ, నేరుగా నెత్తిన పెట్టుకుని మద్దతు ఇస్తోంది చంద్రబాబు, చంద్రబాబుకి సంబంధించిన యెల్లో మీడియా. ఈ వ్యవహారంలో రాజకీయ లబ్ధి కోసం తపించిపోతున్న ఒకరిద్దరు నావాళ్లు భాగం అయ్యారు. ఇంతటి దారుణం చేసి.. నన్ను దెబ్బ తీయాలనుకుంటున్నారు. ఇది కలియుగం కాకపోతే ఇంకేంటి?. ఇంత కన్నా అన్యాయం ఉంటుందా? అని మీ అందరి ప్రేమానురాగాల మధ్య నిల్చొని అడుగుతున్నా. ప్రజల మద్దతు లేని చంద్రబాబు చేస్తున్న నీచ రాజకీయం చేసినా.. నేను మాత్రం ప్రజల పక్షం ఉంటా అని గర్వంగా చెబుతున్నా. నాపై బురద జల్లుతూ రాజకీయం చేస్తున్నారు. అబద్ధాలు చెప్పేవారు, కుట్రలు చేసేవాళ్లు మనకు శత్రవులుగా ఉన్నారు. అందరూ కలిసి జగన్‌పై యుద్ధానికి వస్తున్నారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ నా పై యుద్ధానికి కలిసి కట్టుగా వస్తున్నారు. ఇది చాలదన్నట్లు నా ఇద్దరు చెల్లెల్ని తీసుకొస్తున్నారు. వీళ్ల విలువలు లేని రాజకీయం ఎవరికి స్ఫూర్తి. నేను ఎప్పుడూ తప్పు చేయలేదు. నేను ధర్మాన్ని, న్యాయాన్ని నమ్ముకున్నా. నాకు ప్రజల అండగా, దేవుడి దయ ఉన్నాయి అని సీఎం జగన్ పేర్కొన్నారు.

## కేజ్రీవాల్ అరెస్ట్‌పై అమెరికా వ్యాఖ్యలు... భారత్ తీవ్ర అభ్యంతరం



కేజ్రీవాల్ అరెస్ట్ ఘటనపై స్పందించిన అమెరికా పట్ల భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మద్యం పాలసీ కేసుకు సంబంధించి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ వ్యవహారంలో మొదట జర్మనీ, ఆ తర్వాత అమెరికా స్పందించాయి. భారత్‌లో ప్రతిపక్ష నేత అరెస్ట్‌కు సంబంధించిన నివేదికను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఈ కేసులో పారదర్శకత విచారణను ప్రోత్సహిస్తామని పేర్కొంది. అయితే, దేశ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోవడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఢిల్లీలోని అమెరికా దౌత్యవేత్తకు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలో అమెరికా రాయబార కార్యాలయం తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ గ్లోరియా బెర్బేనా బుధవారం సౌత్ బ్లాక్‌లోని విదేశాంగ కార్యాలయానికి వచ్చారు. దాదాపు అరగంట పాటు అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ఆమె వద్ద భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. దౌత్య సంబంధాల్లో ఆయా దేశాలు ఇతరుల సార్వభౌమాధికారం, అంతర్గత వ్యవహారాలను గౌరవించాలని తాము భావిస్తున్నామని... తోటి ప్రజాస్వామ్య దేశాల విషయంలో ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని, లేదంటే సంబంధాలు దెబ్బతింటాయని అగ్రరాజ్యానికి విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. భారత న్యాయ ప్రక్రియలు స్వతంత్ర న్యాయవ్యవస్థపై ఆధారపడి ఉంటాయని, ఇందులో కచ్చితమైన సమయానుకూల ఫలితాలు వస్తాయని పేర్కొంది. ఇలాంటి వాటిపై అంచనాలు వేయడం సరికాదని హితవు పలికింది.

## చెల్లెళ్ల ప్రశ్నలకు జవాబు చెప్పాకే జగన్ ఓటు అడగాలి: చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు ఇవాళ ప్రజాగళం ఎన్నికల ప్రచారం తొలి రోజున సుడిగాలి పర్యటన జరిపారు. పలమనేరు, పుత్తూరు, నగరి సభల్లో పాల్గొన్న ఆయన చివరగా మదనపల్లె సభలో పాల్గొన్నారు. ఈ సభలో ఆయన ప్రసంగిస్తూ... మదనపల్లె సభకు వచ్చిన ప్రజా స్పందన తన జీవితంలో చూడలేదని అన్నారు. ఈ ప్రభుత్వంపై మీకు కోపం, కసి ఉంది అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అరాచకాలకు పాల్పడే వారిని శాశ్వతంగా వదిలించుకునే సమయం వచ్చిందని... రౌడీయిజం కావాలో, ప్రజాస్వామ్యం కావాలో ప్రజలే తేల్చుకోవాలని పిలుపునిచ్చారు. సంపద సృష్టించడం తెలిసిన కూటమి ఎన్డీయే అని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టించి ప్రజలకు పంచుతామని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తీసుకువస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**సొంత చెల్లెళ్ల ప్రశ్నలకు జవాబు చెప్పాకే జగన్ ఓటు అడగాలి**

జగన్ తన బాబాయిని చంపిన వ్యక్తులతో తిరుగుతున్నారు. రాజకీయాల్లో ఎన్ని విభేదాలైనా ఉండొచ్చు... కానీ సొంత చెల్లి విషయంలో తప్పుడు ప్రచారం చేసే వాళ్లను ఏమనాలి? ఎక్కడ స్త్రీలను గౌరవిస్తారో అక్కడ దేవతలుంటారని చెబుతారు. టీడీపీకి ఈ సంస్కారం ఉంది. రాష్ట్రం కోసం, ప్రజల కోసం నిందలు భరిస్తున్నాం. ముందు చెల్లెళ్ల ప్రశ్నలకు జవాబు చెప్పాకే ఓటు అడగాలి.

**పెద్దిరెడ్డి ఇవే తింటున్నాడనుకుంటా!**




జిల్లాలో పాపాల పెద్దిరెడ్డి పాలన నడుస్తోంది. జిల్లాలో కాంట్రాక్టులన్నీ ఆయనకే. మంత్రి పెద్దిరెడ్డి ఉదయం ఇసుకను అల్పాహారంగా తీసుకుంటాడు, మధ్యాహ్నం మైన్స్ ను భోంచేస్తాడు. ఇసుకను అక్రమంగా బెంగళూరుకు తరలిస్తున్నారు. తండ్రికి పుంగనూరు, చిన్నాన్నకు తంబళ్లపల్లి, అబ్బాయికి రాజంపేట... అన్నమయ్య జిల్లాను మీకేమైనా రాసిచ్చేశారా?

**ఇంత పనికిమాలిన సీఎంను ఎప్పుడూ చూడలేదు**

నాది సుదీర్ఘ రాజకీయ జీవితం. ఇంత పనికిమాలిన ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదు. ఉద్యోగులకు జీతాలు వస్తున్నాయా? నిరుద్యోగుల భవిష్యత్ తో ఆటలాడుతున్నారు. యువతను గంజాయికి బానిసలుగా మార్చారు. కరెంటు బిల్లులు అమాంతం పెంచేశాడు. బటన్ నొక్కిన తర్వాత ఎంత బొక్కుతున్నాడో చెప్పాలి. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచాడు, నిత్యావసరాల ధరలు పెరిగాయి. ఇలా పేదల రక్తాన్ని పీల్చుతున్న జలగను తరిమికొట్టాలి.

# నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు

**నెలకు ఒక ప్రాణం గాల్లో కలసి పోతున్నాయిజి**

## దేవరకొండ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి జనసేన పార్టీ సీనియర్ నాయకులు.. చందు నాయక్



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:27 దేవరకొండ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు ఒక ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి అందులో దేవరకొండ నియోజకవర్గం గిరిజన లంబాడి ప్రాంతం గర్భిణీ స్త్రీలను సీరియస్ అయ్యేంతవరకు పట్టించుకోకపోవడం సీరియస్ అయిన తర్వాత ప్రైవేట్ హాస్పిటల్లో చూపించుకోకపోతే నల్గొండ ,హైదరాబాద్ కు పంపియడం మార్గమధ్యలో నిండు ప్రాణాలు పోవడం జరుగుతుంది మొన్న ఆదివారం రోజున ఆరోగ్యంతో ఉన్న సాలి గర్భవతి పండంటి బిడ్డను జన్మనిచ్చి సంతోషంగా ఉండాల్సిన సమయంలో కడుపునొప్పి ఉందని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే తనకు డాక్టర్లు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యం వహించడం ఆ గర్భిణికి మహిళకి ఫిట్స్ రావడంతో హైదరాబాద్ పంపడం జరిగింది మార్గమధ్యలో మల్లేపల్లి దాటగానే ప్రాణము వదిలేసింది ప్రభుత్వ ఆసుపత్రిలో పురుగుల మందు తాగి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ప్రాణంతో బయట పడతామని నమ్మకం లేకుండా పోయింది అధికారులు పర్యటించే సమయంలో పూలతో డెకరేషన్తో ఆరాటాలతో హంగామా చేస్తారు తప్ప ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటివరకు ఎమర్జెన్సీతో సరిపడా సదుపాయాలు లేకపోవడంతో గిరిజన లంబాడి పేద బిడ్డలు ప్రైవేట్ హాస్పిటల్ లో చూపిచ్చుకోలేక గిరిజన ప్రజలు లబోదిబో అంటూ ప్రాణాలు కోల్పోతున్నారు తప్ప ప్రాణాలు కాపాడడం లేదు ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వరం, సర్ది, చిన్న చిన్న వాటికే పరిమితం .ఏదైనా టైఫాయిడ్, మలేరియా ,డెంగు లాంటివి వస్తే మాత్రం ప్రైవేట్ తప్పడం లేదు ప్రభుత్వ ఆసుపత్రిలో చెరవలసిందే. అధికారులు నామమాత్రంగానే పనిచేస్తున్నారు కనుక పై అధికారులు చొరవ తీసుకొని వస్తున్న నిధులు ఏంటి, ఉండాల్సిన సదుపాయాలు, ఉండే విధంగా వచ్చే రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నయమయ్యే విధంగా అధికారులు పట్టించుకోవాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్ అన్నారు



# సైబర్ నేరాలపై అవగాహన

జన సముద్రం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి ,మార్చి 27 మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని ఐ.బి చౌరస్తాలో బుధవారం రోజున తాండూర్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ నారాయణరావు, కానిస్టేబుల్ నరేష్ లు మాట్లాడుతూ స్థానిక ఆటో డ్రైవర్లకు సైబర్ నేరాలపై అవగాహన కనిపిస్తున్నామన్నారు. ఎక్కడి నుంచో ఎవరైనా కాల్ చేసి వివిధ బ్యాంకుల నుంచి మాట్లాడుతున్నాము అని ఏ ఇతర ప్రాంతం నుంచి అయినా మాట్లాడుతున్నామని వాళ్లు చెప్పిన విషయాలను నమ్మి ఓటిపి చెప్పారో అకౌంట్లో ఉన్న డబ్బులు ఖాళీ అవుతాయని ఈ మధ్యకాలంలో ఫేస్బుక్ ,ఇంస్టాగ్రామ్ వంటివి సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్తున్నాయని మన అకౌంట్ లు హ్యాక్ అవుతున్నాయని తమ పేర్లతో ఇతరులకు మెసేజ్లు పంపి వేరే ఒక అకౌంట్ నెంబర్ కు డబ్బులు ట్రాన్స్ఫర్ చేయాలని కోరుతున్నారని తీరా చూస్తే సదరు వ్యక్తి ఎవరో మనకు కూడా తెలియదన్నారు.అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల నియమాల్ని ప్రతి ఒక్కరు పాటిస్తూ చట్టానికి లోబడి మెలగాలని అన్నారు. ఏ సమస్య డయల్ హండ్రెడ్ కాల్ చేయాలని వెంటనే పోలీస్ అందుబాటులో ఉంటాడని వారు అన్నారు



**నూతన విమాన శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెరిపేటి జైపాల్ మరియు జెరిపేటి రామచంద్ర రాజు**

శేరిలింగంపల్లి మార్చ్ 27 జనసముద్రం న్యూస్త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళ శాసనములతో 27వ తేదీ బుధవారం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత వైభవ వెంకటేశ్వర స్వామి వారి నూతన బింబ, ఆలయ ప్రాణప్రతిష్ఠ, మహా కుంభాభిషేకం మరియు విమాన శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ జెరిపేటి జైపాల్ మరియు జెరిపేటి రామచంద్ర రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కల్యాణ, పట్టిభిషేక వేడుకల ఏర్పాట్లుకు సమీక్షా

భద్రాచలం మార్చ్ 27 (జనసముద్రం న్యూస్) వచ్చే నెలలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై ఈనెల 28 తేదీ ఉదయం 11 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకంనకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు కళ్యాణం తిలకించడానికి వస్తారని, వారికి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగినందున వారి యొక్క పనుల పురోగతికి సంబంధించిన సమగ్ర సమాచారము తో సంబంధిత అధికారులు ఈ యొక్క సమావేశానికి తప్పనిసరిగా రావాలని ఆయన కోరారు.



**వధూవరులను ఆశీర్వదించిన సామాజికవేత్త : డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్**

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:27 దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్లో తాటికోల్ వాస్తవ్యులైన హనుమంతు శ్రీనివాస్ గౌడ్ – రవిల దంపతుల పెద్ద కుమారుని వివాహానికి హాజరై వధూవరుల ను గౌడ సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ వివాహానికి హాజరై వధువు వదలను ఆశీర్వదించి. నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో విరజిల్లాలని ఆశ్వీర్వదించారు ఈ కార్యక్రమంలో కరికల శ్రీనివాస్ గౌడ్, మల్లయ్య, అబ్దుల్ కలాం, ఆలంపల్లి, శ్రీనివాస్, బడ్డేటి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.





## సంఘసంస్కర్తల జయంతులే మన భవిష్యత్తుకు ఆదర్శనీయం

భద్రాచలం మార్చ్ 27 (జనసముద్రం న్యూస్ )బుధవారం నాడు స్థానిక భద్రాచలం లోని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదేం వీరయ్య క్యాంప్ ఆఫీస్ లో మహాత్మ పూలే అంబేద్కర్ జయంతుల కరపత్రాలను సంఘ రాష్ట్ర బాధ్యులు దామల సత్యనారాయణ,జిల్లా బాధ్యులు అల్లాడి పాల్ రాజ్,బుయ్యన వీరబాబు లతో కలిసి ఆవిష్కరించడం జరిగింది,ఆవిష్కరించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఈ దేశంలో మహాత్మ జ్యోతిబాపూలే బాబాసాహెబ్ అంబేద్కర్ లా జయంతులను నిర్వహించడం చాలా ఆనందదాయకమని వారి కృషి వల్లే ఈరోజు మనం సమాజంలో గౌరవించబడుతున్నామని వారు తెలిపినారు,ప్రతి ఒక్కరు కూడా పూలే,అంబేద్కర్ లా ఆశయాలను నెరవేర్చే దిశగా పయనించాలని వారు అందర్నీ కోరినారు, అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూడా పూలే అంబేద్కర్ల జయంతులను నిర్వహిస్తున్నామని తెలిపారు భద్రాచలంలో సరోజినీ వృద్ధాశ్రమంలో ఏప్రిల్ 14న అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని భద్రాచలం బాధ్యులు అల్లాడి పౌలురాజువీరబాబు తెలిపారు,ఈ కార్యక్రమంలో బసవరాజు టౌన్ ఎస్సీ సెల్ నాయకులు రెడ్డి, కాపుల శ్రీను,మరియు తదితరులు పాల్గొన్నారు.

# విషపు పురుగు కాటుతో రైతు మృతి



మార్చ్ 27 జనసముద్రం న్యూస్ఎల్కతుర్తి: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వీరనారాయణపూర్ గ్రామంలో నార్ల గిరి ఆనందం వయసు 52"సం కులం రజక అనే రైతు విషపు పురుగు కుట్టి దుర్మరణం చెందాడు.. వివరాల్లోకి వెళ్తే శనివారం రోజున నార్లగిరి ఆనందం తన వ్యవసాయ క్షేత్రంలో సుమారు 12 గంటల సమయానికి మేల్ ఫిమేల్ వరి పూత దులుపుతుండగా విషపు పురుగు కాటుకు గురై అస్వస్థకు లోనై నార్లగిరి ఆనంద్ ను చికిత్స కోసం వరంగల్ లోని ఎంజిఎం ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు చేర్పించరు చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృత్యువాత పడ్డారు అని కుటుంబ సభ్యులు తెలిపారు.

# మామిడి తోటలపై కోతుల దాడి



హుజరాబాద్ రూరల్, జన సముద్రం న్యూస్ మార్చ్ 27 :హుజరాబాద్ రెవెన్యూ డివిజన్లో మామిడి తోటలపై కోతులు దాడి చేయడం మూలంగా కోట్లాది రూపాయల నష్టం జరుగుతుందని మామిడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూత దశలో , పిందే దశలో, కాయ దశలో, చివరికి పండు దశలో రైతులకు తీరని నష్టం జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. ప్రకృతి సహకరించకుంటే గాలి వానల మూలంగా కోతకు వచ్చిన మామిడి పండ్లు నేలరాలిపోవడం జరుగుతుంది. మామిడి తోటల రైతులకు తీరని నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సంవత్సరం ప్రకృతి సహకరించిన ప్రకృతి సహకరించి వాతావరణం అనుకూలించడంతో అధికంగా పూత వచ్చినప్పటికీ కోతులు సహకరించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క చెట్టు నుండి 30 నుండి 50 కాయలను కొరికి నేలపాలు చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మామిడి తోటలనే కాకుండా, పెరటి తోటలను, పూల చెట్లను, కిచెన్ గార్డెన్ లను ధ్వంసం చేస్తున్నాయి. అంతేకాకుండా ఇండ్లలోకి చొరబడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు స్పందించి కోతుల బెడదను నివారించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.





## మీడియా స్వేచ్ఛకు భంగం కల్గిస్తే తీవ్ర పరిణామాలు

**టీయుడబ్ల్యుజే (ఐజేయూ) హెచ్చరిక**

**ఐటీడీఏ పీవో, ఏఎస్పీ, ఆర్డీవోలకు వినతిపత్రాలు**

భద్రాచలం మార్చ్ 27 (జనసముద్రం న్యూస్)మీడియా స్వేచ్ఛకు, పాత్రికేయుల హక్కులకు భంగం కల్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని టీయుడబ్ల్యుజే(ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.వి.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొబగాపు ఆనంద్కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీహరిలు హెచ్చరించారు. ఇటీవల ఇసుక రీచ్లో అక్రమాలపై కవరేజీకి వెళ్లిన మీడియాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, చర్లలో అధికారులు తప్పుడు ఫిర్యాదులు చేసి, ఇసుక రీచ్లోకి మీడియా రావొద్దంటూ అల్టిమేటం జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భద్రాచలంలో బుధవారం ఐటీడీఏ పీవో ప్రతీక్జైన్, ఏఎస్పీ ఆఫీసులో, ఆర్డీవో దామోదర్కు మీడియా స్వేచ్ఛకు, పాత్రికేయుల హక్కులకు భంగం కల్గించే వారిపై చర్యలు తీసుకోవాలని, పాత్రికేయులకు రక్షణ కల్పించాలంటూ వినతిపత్రాలు సమర్పించిన అనంతరం వారు మాట్లాడారు. రైజింగ్ కాంట్రాక్టర్లు కొందరు అమాయక ఆదివాసీల సొసైటీ సభ్యులను రెచ్చగొట్టి మీడియాపై దాడులకు పురిగొల్పడం దారుణం అన్నారు. తమ అక్రమాలను వెలుగులోకి తెస్తున్నందుకే అక్కసుతో ఇలాంటి బరితెగింపు కార్యక్రమాలకు ఒడిగడుతున్నట్లుగా వారు అభిప్రాయపడ్డారు. ఇసుక, గ్రావెల్, కంకరలను అడ్డగోలుగా పీసా, వాల్టా చట్టాలను తుంగలో తొక్కి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కాంట్రాక్టర్లు మీడియాపై అవాకులు, చవాకులు పేలడం తగదని హెచ్చరించారు. ఇలాంటి అక్రమార్కులకు కొమ్ముకాస్తూ మీడియాను బెదిరిస్తున్న ఆఫీసర్ల పైనా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ ఘటనపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో మీడియాపై దాడికి దిగిన, బెదిరింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేంత వరకు దశలవారీగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ సభ్యులు పిల్లి రాజు, సత్యానంద్, ఎర్రంశెట్టి కృష్ణ,రాజాకిరణ్, నాయుడు, సతీష్, దుర్గారెడ్డి, తమ్మళ్ల రాజేశ్, బాలాకిరణ్, వాసు, జయరాం తదితరులు పాల్గొన్నారు.



# బీఎస్పీ మండల అధ్యక్షుడి ఎన్నిక

జనసముద్రం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 27,మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోనినిలయపల్లి గ్రామంలో బుధవారం రోజున బిఎస్పి తాండూర్ మండలాధ్యక్షుడి ఎన్నిక జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ జిల్లా ఇన్చార్జ్బోస్ లు హాజరై మండల కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. తాండూర్ మండల అధ్యక్షుడిగా దుర్గం రాజేష్, ఉపాధ్యక్షులుగా కోటపాటి సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా బొంతల సాయితేజ ను నియమించడం జరిగింది. రాబోయే రోజల్లో పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ నాయకత్వాన్ని బలపరచాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కోయ సురేష్, దాసరి పోషం, మేక భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



## పద్మావతి గోదా దేవి సమేత వైభవ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి మియాపూర్ డివిజన్ మార్చ్ 27 జనసముద్రం న్యూస్ మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన పద్మావతి,గోదా దేవి సమేత వైభవ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాణ ప్రతిష్ట మరియుమహా కుంభాభిషేక మరియు విమాన శిఖర ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర్లు–సుజాత మరియు రాజమౌళి– సువర్ణ మరియు దాసరి గోపి, పూర్ణచందర్ రావు, సత్యనారాయణ, ఆచార్యులు మరియు మాదాపూర్ డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ ముదిరాజు, శ్రీనివాస్, శివ ,నరేష్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ సాయి గణేష్ దేవాలయ పున నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి నియోజవంర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ లో గల శ్రీ సాయి గణేష్ దేవాలయ పున: నిర్మాణం పనులకు ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ మార్చ్ 27 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఆలయ పున నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని మరియు భక్తులకు దర్శన భాగ్యం కలిగేలా చూడాలని ఆలయ కమిటీని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,ఆదిత్య నగర్ బస్తి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఖాసీం , మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మియాన్ పటేల్, కాజా,మరియు టెంపుల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రావు, ఏడుకొండలు , రచంద్ర మూర్తి, నాగర్జున , విజయ్ , నాని మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన జెడ్పీ ఛైర్మెన్ సందీప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి అర్బన్ కాలనీలో భువనగిరి కౌన్సిలర్ కదారి ఉమాదేవి వినోద్ యాదవ్ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి.

## జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం



జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చ్ 27 : సైదాపూర్ మండలంలోని జాగిరుపల్లి శివారులో సర్వేనెంబర్ 297లో ఏడెకరాల 32 గుంటలు తేదీ 23-3-2024 /331/2024 ద్వారా తప్పుడు మేము ఇచ్చినందున చట్టారీత్యా శాఖపరమైన చర్యలు తీసుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించుకున్న వారికి నోటీసులు ఇచ్చి విచారణ చేయమని కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.రెవెన్యూ డివిజనల్ అధికారి హుజురాబాద్ గారికి తాసిల్దార్ సైదాపూర్ మండలం వీఆర్వో నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల స్థలం అని దానిలో పత్తి పంట సాగు చేస్తున్నామని దానిపై వెంటనే విచారణ చేపట్టాలని ప్రజా చైతన్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధంకి మల్లయ్య కలెక్టర్ ని కోరడం జరిగింది .



## శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ళ మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే పిన్నెల్లి



జనసముద్రంన్యూస్, మార్చి 27, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల రూరల్. మండలంలోని కంభంపాడు గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి తిరునాళ్ళ సందర్భంగా ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తిరునాళ్ళ మహోత్సవం లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంటు ఎన్నికలకు పోలింగ్ స్టేషన్లకు ఎలక్షన్ సామాగ్రి పంపిణీ కి ఇబ్బందులు లేకుండా చూడాలి





భద్రాచలం మార్చి 27 (జనసముద్రం న్యూస్) రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అనుకూలమైన రూట్ మ్యాప్ ను సంబంధిత డీఎస్పీలు మరియు సెక్టోరియల్ అధికారులు కోఆర్డినేషన్ తో తయారుచేసి ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని పినపాక నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పిఓ ప్రతిక్ జైన్ సంబంధిత సెక్టోరియల్ అధికారులు, తాసిల్దారులకు, సిఐ ఎస్ఐ లకు సూచించారు. బుధవారం నాడు ఐటిడిఏ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి పినపాక నియోజకవర్గం లోని సెక్టరియల్ అధికారులు, తాసిల్దారులు, సిఐ, ఎస్ఐ లకు పినపాక నియోజకవర్గం లోని పోలింగ్ స్టేషన్ లకు కల్పించవలసిన మౌలిక వసతుల గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధిత సెక్టోరియల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సామాగ్రి మరియు సిబ్బందిని చేరవేయడానికి నిర్దిష్టమైన రూట్ మ్యాప్ ను తయారు చేసుకోవాలని, ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే రెండు రోజులలో వాటికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని, సెక్టోరియల్ అధికారులు మాత్రం ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, ముఖ్యంగా డి.ఎస్.పి పోలీసుల సహకారం తీసుకొని సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన రూట్ మ్యాప్ సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకోనివాలని ఆయన అన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న 6, 7, 8, ఓటర్లకు సంబంధించిన పారములు తొందరలో పూర్తి చేయాలని అలాగే పారము 12 డి సంబంధించిన ఓటర్ల వివరాలు అనగా వికలాంగులు, 85 సంవత్సరాల నిండిన వారికి సంబంధించిన ఫారములు త్వరగా పంపిణీ చేయాలని, ఏ తాసిల్దార్ కార్యాలయంలో పెండింగ్లో వారికి సంబంధించిన ఫారములు ఉంచొద్దని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో టాయిలెట్స్, రాంపులు, వాష్ రూమ్, కరెంటు, సరిపడా ఫర్నిచర్ తప్పనిసరిగా ఉండాలని, అందుకు సంబంధిత సెక్టేరియల్ అధికారులు వారి రూట్ లోని పోలీస్ స్టేషన్ లు ఏవైనా అనుకూలంగా లేకపోతే ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలలు, గురుకులం పాఠశాలలు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. విధికి గైర్హాజరైన సెక్టోరియల్ అధికారులకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఎలక్షన్ డిటీ నాగరాజుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఇల్లందు డిఎస్పీలు మరియు పినపాక నియోజకవర్గం తాసిల్దారులు, సిఐ, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ 32వ వార్డులో కూటమి పార్టీల అభ్యర్ధి వెనిగండ్ల రాము పర్యటన





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.27. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి పర్యటన ప్రారంభించిన రాముపార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా వార్డులో బాబు ష్యూరిటి భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన రాముపసుపు మయమైన జగన్నాధపురం(పాటి మీద) విధులు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటు, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరిస్తున్న రాము. వీధి వీధినా మంగళ హారతులతో ఘనస్వాగతం పలుకుతున్న మహిళలు, పూల మాలలతో ఆత్మీయ స్వాగతం పలికిన ప్రజానీకం.వెనిగండ్ల రాము పాయింట్స్గుడివాడ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ఏ వార్డుకి లేనా సమస్యలు మాత్రం కామన్ గానే ఉన్నాయి.తమ సమస్యలను పరిష్కరించే వారు లేరంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తాను.ఎమ్మెల్యేగా ఎందుకు ఉన్నామో కూడా తెలియని వ్యక్తి ఇన్నాళ్లు మనకు ఎమ్మెల్యేగా కొనసాగాడు.ఓట్ల రాజకీయం తప్ప గుడివాడ ఎమ్మెల్యేకు ప్రజల సమస్యలు పట్టవు.ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రజా ప్రతినిధుల బాధ్యత.ఏ ప్రాంతానికి వెళ్లిన టిడిపి హయంలో వేసిన రోడ్లే దర్శనమిస్తున్నాయి.ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఏం చేయలేదని ప్రజలే చెబుతున్నారు.ప్రజల అవసరాలకు తీర్చలేని ప్రభుత్వం మనకెందుకు.ఏదో పథకాలు ఇస్తున్నాం అంటూ జగన్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నాడు.ఒక్క అవకాశం జగన్ కు ఎక్కువ, రెండో అవకాశం ఇచ్చే ప్రసక్తి లేదని ప్రజలు ఒక అభిప్రాయానికి వచ్చారు.పథకాలు అంటేనే చంద్రబాబు అప్పుడు ఇచ్చారు, రేపు అధికారంలోకి వచ్చాక కూడా ఇస్తారు.టిడిపి హయాంలో సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధి కూడా సమాంతరంగా జరిగింది.వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని చంద్రబాబు స్పష్టంగా చెప్పారుచంద్రబాబు మాటలతో వైకాపా నేతలు ఉలిక్కి పడ్డారు.వాలంటరీలకు ఉద్యోగ భద్రత కల్పించడమే కాక, వారి జీతాలు రెట్టింపు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు.వాలంటరీల స్థాయిని పెంచేందుకు చంద్రబాబు చర్యలు చేపడతామన్నారు.వారి స్థాయి పెరగకుండా ఇలాగే ఉండిపోవాలా.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,సీనియర్ టీడీపీ నాయకులు గోర్జి సత్యనారాయణ,లింగం ప్రసాద్ ,దింట్యాల రాంబాబు, కొడాలి రామరాజు, సందు పవన్,జనాసేన టౌన్ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, 32వ వార్డు టీడీపీ నాయకులుగరిమెళ్ళ సత్యప్రసాద్ ,చల్లగుల్ల వెంకటేశ్వరరావు,గొర్ల రంగారావు ,చందు శ్రీనివాసరావు ,కిషోర్ ,దండమూడి సురేష్ చౌదరి,చలమల శెట్టి ఫణి కుమార్,అన్నపురెడ్డి జగన్,అన్నపురెడ్డి



మహేష్,శ్యామలపూడి చింతయ్య,శ్రావణపుడి క్రాంతి,పార్టీ నాయకులు ముళ్ళపూడి రమేష్ చౌదరి ,రాధాకృష్ణ ,గోకవరపు సునీల్ కుమార్, కుంచనపల్లి సుబ్రహ్మణ్యం అందుగుళ్ల యేసుపాదం ,లింగం చిట్టిబాబు , పంద్రాజు సాంబయ్య ,కనకాంబరం , యార్లగడ్డ సుధారాణి, తులసీ రాణి,కంచర్ల సుధాకర్,గుత్తా చంటి,వేసపోగు ఇమ్మానుయేలు ,మెరుగు మోజేష్,గడ్డం ప్రకాష్ దాస్,నిమ్మగడ్డ సత్యసాయి ,సురగాని సూరిబాబు ,గుడివాడ జోన్స్,గోవాడ శివ ,వసంతవాడ దుర్గారావు ,ఇమ్మానుయేలు ,సామ వినయ్ కుమార్ రెడ్డి ,శెట్టిపోగు సైదులు ,మహమ్మద్ రఫీ శ్రీనివాస్ ,మరీదు రోహిణి కుమార్ ,దారపు రెడ్డి మణిశ్వరరావు,మిక్కిలినేని రమేష్ ,మరీదు రాహుల్ ,రెడ్డి అప్పారావు,%ూఎ% జానీ షరీఫ్ ,పొట్లూరి కృష్ణారావు ,రామదేని వేణుబాబు ,బలసాని భవాని ,అడుసుమిల్లి శ్రీనివాసరావు ,నిమ్మగడ్డ చిట్టిబాబు ,ఉకోటి శివాజీ ,వంగపండు ఆదినారాయణ,గురుడు సురేంద్ర ,వేసపోగు సాగర్ ,వేసపోగు ఇస్సాక్,కొడాలి బాలు ,గోపాలకృష్ణ ,కోడూరు ప్రభు,నాగరాజు, దేవాది నాగేశ్వరావు,శొంఠి అయ్యప్ప, రెడ్డి షణ్ముఖ, శ్రీనివాసరావు ఐలు,పొలాసి ఉమ, షౌకత్ జాని, యక్కలి మనిధీప్, జనసేన పార్టీ నాయకులు సంధు పవన్ ,కొదమల గంగాధర్ ,%% శ్రీనివాసరావు ,వేమూరి త్రినాథ్ ,ఇమ్మిశెట్టి భాను, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు,తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బిజెపి టిడిపి జనసేన





జన సముద్రం న్యూస్ మార్చి 27: ఎటపాక మండలం సీతాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మోదుగు పెరమయ్య ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బిజెపి టిడిపి జనసేన మండల ముఖ్య నాయకుల సమావేశము జరిగింది ఈ సందర్భంగా బిజెపి టిడిపి జనసేన నాయకులు మాట్లాడుతూ అరుకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత మరియు రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా శిరీష దేవి నీ ఎన్డీఏ కూటమి అభ్యర్థులుగా అధిష్టానం నియమించడం ఆనందమును వ్యక్తపరిచారు మన ఎంపీ ఎమ్మెల్యేలను మూడు పార్టీల నాయకులందరూ కలిసికట్టుగా ఉమ్మడి అభ్యర్థులను రాష్ట్రంలోనే అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించి ఎన్డీఏ కూటమికి అందించాలని అలాగే కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి పథకాలను ప్రతి ఓటరుకు తెలియజేసి ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ కరోనా కష్టకాలంలో దేశ ప్రజలను ఆదుకొని ప్రతి ఒక్కరికి వ్యాక్షను మరియు ఉచిత బియ్యము అనేక రకాలుగా ప్రజలకు అండదండలుగ నిలిచిన ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ అని కొని ఆడారు అలాగే మన రాష్ట్రంలో కూడా డబుల్ ఇంజన్ ప్రభుత్వంగా ఏర్పడితే రాష్ట్ర అబివృద్ధి చెందుతుందని తెలియజేశారు డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దే విధంగా ఉందని మూడు పార్టీల నాయకులు గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని కోరారు అదేవిధంగా మన అరకు పార్లమెంటులో ని నియోజకవర్గాల వారీగా మంచి అనుభవం ఉన్న నాయకురాలు కొత్తపల్లి గీతా పార్టీలకతీతంగా ప్రజలకు ఎన్నో సేవలందించారు అలాగే వరదలు వచ్చినప్పుడు నీటమునిగి పోయిన గ్రామాలకు సహాయ హాహాకారాలు అందించారు కనుక మనమందరము ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన కొత్తపల్లి గీత మరియు మిరిబూా శిరీష దేవి లను గెలిపించుకునే దిశగా ప్రయాణం చేయాలని తెలిపారు అలాగే కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మన రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి బిజెపి టిడిపి జనసేన ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పేరుల రాజు బిజెపి మండల సోషల్ మీడియా కన్వీనర్ నలజాల శ్యామ్ ప్రసాద్ టిడిపి మండల క్లస్టర్ ఇన్చార్జి మాచినేని రాజేష్ జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ బిజెపి కిసాన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొల్ల ప్రసాద్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చింత దుర్గారావు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలూరు వెంకటేశ్వరరావు బూత్ కమిటీ ఇన్చార్జ్ బొల్లా రమేష్ మల్లాడి రాము బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం జయమ్మ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుండెపూడి రమేష్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ముకలపల్లి రామకృష్ణ జనసేన నాయకులు కొట్టే ప్రశాంత్ గద్దల సాయి కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే కొడాలి నాని

-పాదయాత్రగా గుడివాడ ఒకటో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నాని - వీధి వీధి నా బ్రహ్మరథం పట్టిన ప్రజానికం

-ఎమ్మెల్యే నాని ఎన్నికల ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొన్న పార్టీ శ్రేణులు..... ప్రజానీకం

-గుడివాడ ఎమ్మెల్యేగా నేను.... ఏపీ సీఎం గా జగన్ తిరిగి ప్రమాణ స్వీకారం చేసి తిరుగుతాం- ఎమ్మెల్యే కొడాలి నాని





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.27. గుడివాడ పట్టణం ఒకటవ వార్డులో ఎమ్మెల్యే కొడాలి నాని సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నుంచి ప్రారంభించారు. నాగవరప్పాడు లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని తన ప్రచారాన్ని ప్రారంభించారు. తొలుత అభిమానులు క్రేన్ తో గజమాలను వేస్తూ ఎమ్మెల్యే కొడాలి నానికు వినూత్నంగా స్వాగతం పలికారు. అశేషంగా పాల్గొన్న పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్రగా ప్రజలకు అభివాదాలు చేస్తూ వార్డులో పర్యటిస్తూన్న ఎమ్మెల్యే నానికు వీధి వీధినా మంగళ హారతులు, పూలమాలలతో ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. పలుచోట్ల ఎమ్మెల్యే నాని, వైసీపీ నేతలను తమ ఇళ్లలోకి ఆహ్వానిస్తూ వార్డు ప్రజలు తమ ఆత్మీయతను చాటుకున్నారు.వార్డులోని పలు క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో నిర్వహించిన ప్రార్ధనల్లో ఎమ్మెల్యే నాని పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా నాగవరప్పాడు రోడ్డులోని భారతరత్న స్వర్గీయ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నేతలతో కలిసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాని జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ గతంలో వచ్చిన సీట్ల కంటే ఈసారి అధిక సీట్లతో సీఎంగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారన్నారు. గుడివాడ పరిధిలో 16వేల మంది పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే కాకుండా, టిడ్కో కాలనీ, జగనన్న కాలనీలను వందలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ఒకవైపు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూనే, గుడివాడ నియోజకవర్గ పరిధిలో ప్రజల అవసరాలు తీర్చేందుకు ?2వేల కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే కొడాలి నాని తెలియజేశారు. పట్టణంలోని శివారు కాలనీలా అభివృద్ధికి 23 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే కొడాలి నాని తెలియజేశారు. గుడివాడ నియోజకవర్గం ప్రజల మద్దతుతో రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో తన విజయం తథ్యమని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, సీనియర్ నాయకులు పాలేటి చంటి, దుక్కిపాటి శశి భూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, జడ్పిటిసి గొల్ల రామకృష్ణ, ఎంపీపీలు పెయ్యల ఆదామ్, గద్దె పుష్ప రాణి , పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్,వైస్ ఎంపీపీలు పూడి సుధాకర్, సాయన రవి,బొట్టు నాగలక్ష్మి, యూత్ రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం,రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేండా చంద్రపాల్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, బీసీ సెల్ అధ్యక్షుడు నైనవరపు శేషుబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ పడమటి సుజాత , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లోయ వరాలు,దేశి రెడ్డి రామ్మోహన్ రెడ్డి, పర్వతనేని ఆనంద్, ఏలేటి విలియం జోషి, వీరిశెట్టి నరసింహారావు, మహమ్మద్ ఖాసిం అబూ, స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహేష్, కౌతవరం చిన్ని, చింతల భాస్కరరావు, దారం నరసింహారావు, మాదాసు వెంకటలక్ష్మి, జూనియర్ జమదగ్ని,షేక్ సయ్యద్, సింగిరెడ్డి గగారిన్, వెంపటి సైమన్,సాయన నాగబాబు, అగస్త్యరాజు కృష్ణమోహన్, డాక్టర్ ఆర్కే, జోగా సూర్యప్రకాష్ రావు, మొంద్రు వెంకటేశ్వరరావు, తోట రాజేష్, గుదే రవి, పంచకర్ల వెంకట్, జ్యోతుల శ్రీను, మూడేడ్ల ఉమా, అల్లం రామ్మోహనరావు, గానుగుల ఆనంద మురళి, అడపా పండు, అడపా జగదీష్, వడ్లాని సుధాకర్, వంగలపూడి కనక బాబు, డివిఎస్ శ్యాం కుమార్, అబ్దుల్ రహీం, కలపాల కిరణ్, దుగ్గిరాల శేషుబాబు, ఇమ్మడి అశోక్ కుమార్,శ్రీనివాస చక్రవర్తి, అడబాల అప్పారావు,రావులకొళ్లు నాగమల్లేశ్వరారావు, కోర్నిపాటి గణపతి,లోయ రాజేష్, విక్టర్ ప్రసాద్,వెంపల అప్పారావు,మెండా కిరణ్,దుడ్డు చిన్నా, సురపనేని కళ్యాణ్, గుంజా విజయ్,సర్దార్ బేగ్, మిల్క్ సొసైటీ అధ్యక్షుడు సాయన హరిప్రసాద్,తోట నాగరాజు, చుండూరి శేఖర్,అత్తాటి సాల్మన్ రాజు, పసలాది శేఖర్, పుల్లేటికుర్తి కృష్ణ, తాళ్లూరి ప్రశాంత్, గొళ్ళ సోమేశ్వరరావు,పిల్లి బెనర్జీ, తోట సాయి, రజాక్, జ్యోతుల మణికంఠ, కారే జోసఫ్, మట్టా నాగలక్ష్మి, రమణ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షుడు చింతా శ్రీనివాస్, చింతాడ నాగూర్, రజాక్ భాష,కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కందుల నాగరాజు, గంటా శ్రీను, బోండాల శీను, వంగపండు బ్రహ్మాజీ, రవి స్వీట్స్ మోహన్, దేవరపల్లి కోటి, గేదెల సత్యనారాయణ, దోమా రఘు,యార్లగడ్డ సత్య భూషణ్, చిన్న నారాయణరెడ్డి,క్రేన్ బాబి, కంచర్ల జగన్, పెద్ది రమణ, మామిళ్ల రాజేష్, కర్రే నాని,పేటేటి నాగరాజు, యార్లగడ్డ మురళి, గుత్తా నాని,గిరి బాబాయ్, వల్లూరుపల్లి సుధాకర్, పాలడుగు రాంప్రసాద్,ఒకటవ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరి చిన్న, మెండా రవి,కవుతం రవి,అసిలేటి అర్జునరావు, రావూరి రాజు,ముదేపల్లి దనారజు,మద్దాలి విజయ కుమార్,మద్ధాలి నాగరాజు,చంద్రశేఖర్, గంగాధర్,బెజవాడ ప్రకాశరావు, విజయరాణి,దాసు చంద్రలిలా, వరిగంజి సౌజన్య,బేబీ సరోజినీ, ప్రియాంక,ధనలక్ష్మి,బేబీ రేఖ,మౌనిక గుడివాడ నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# తన రాజకీయ శత్రువుని కూడా అభిమానంగా ఆదరించే గొప్ప వ్యక్తిత్వం ఉన్న నాయకుడు చింతమనేని ప్రభాకర్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మార్చ్ 27

దెందులూరులో వైసిపికి జెండా మోయటానికి కూడా ఎవరూ లేని సమయంలో ఆ పార్టీని ఆదుకున్నాం - అందుకు ప్రతిఫలంగా ఎన్నో అవమానాలు పడ్డాం - దెందులూరులో అభివృద్ధి జరిగింది అంటే అది చింతమనేని వల్లే - అందుకే వైసిపి కి వీడ్కోలు పలికి దెందులూరు NDA కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ నాయకత్వంలో టిడిపిలో చేరుతున్నాము - దెందులూరులో భారీ మెజారిటీతో చింతమనేని విజయం ఖాయం " : దెందులూరులో సీనియర్ వైసిపి నాయకుల కీలక వ్యాఖ్యలు

**- బుధవారం ఉదయం దెందులూరులో జరిగిన జయహో బిసి కార్యక్రమం సందర్భంగా దెందులూరు సీనియర్ వైసిపి నాయకులు, కొప్పుల వెలమ సంఘం రాష్ట్ర నాయకులు సంపంగి వేణుగోపాల తిలక్, వైఎస్ఆర్సిపి దెందులూరు మండలం బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు కొలుసు నాని, అలుగులగూడెం గ్రామానికి చెందిన వైసిపి నేత దాసే శీను ఆధ్వర్యంలో దెందులూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 100 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరిక. పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన చింతమనేని ప్రభాకర్.**

**దెందులూరు నియోజక వర్గ** NDA **కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ కామెంట్స్:**

ప్రజలకోసం నిస్వార్థంగా పోరాడే వ్యక్తులు రాజకీయంగా ఏ పార్టీలో ఉన్నా కూడా వారికి గౌరవము ఉంటుంది. దెందులూరులో జరుగుతున్న వైసిపి అవినీతి పాలనకు స్వస్తి చెప్పి సీనియర్ నాయకులు తిలక్ అధ్వర్యంలో టిడిపిలో జాయిన్ అయిన ప్రతి ఒక్కరినీ కూడా మా కుటుంబ సభ్యులుగానే చూస్తాం. రాబోయే ఎన్నికల్లో ఈ వైసిపి దుర్మార్గ పాలనను, వారి కుట్రలను తిప్పి కొట్టడానికి, దెందులూరు మండలంలోని పలు గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు వచ్చిన మీ అందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తు, మీ అందరికీ ప్రజల్లో మరింత గౌరవం దక్కేలా ప్రజాస్వామ్య రీతిలో అవినీతి, అక్రమాలు లేని సుపరిపాలన అందిస్తామని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈరోజు వైసిపి నీ వీడి టిడిపిలోకి వచ్చిన వారు రాజకీయ స్వలాభం కోసం రాలేదని, గతంలో వారి స్వార్థం కోసమే వచ్చి పార్టీలో చేరి లబ్ది పొందిన తర్వాత పార్టీని వదిలి వెళ్లిన వాళ్లను చరిత్ర మర్చిపోదని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఎస్సీ సొసైటీ లో సభ్యత్వం రాని వారి సమస్యను పరిష్కరించేలా సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి కూటమి అధికారంలోకి వచ్చిన 6నెలలలోపే సభ్యత్వం ఇప్పించి, మీ అందరి సమక్షంలో గుర్తింపు కార్డులు అందజేస్తామని చింతమనేని ప్రభాకర్ తెలిపారు.సొసైటీ



చెరువును రిజర్వాయర్ చేయాలని తాను గతంలో ప్రయత్నించాను అని, కృష్ణా గోదావరి కాల్వలు నుంచి ఏదైనా ఇబ్బంది వల్ల నీరు రాకపోయినా, చెరువులో మాత్రం నీటి ఎద్దడి లేకుండా తన హయాంలో చర్యలు చేపట్టామని, వైసిపి హయాంలో చెరువుల అభివృద్ధిని పట్టించుకునే వారే లేరని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. మరోవైపు రైతుల బాధలు వర్ణనాతీతం అని అన్నారు. గత తుఫాన్ సమయంలో రంగు మారి, తడిచి మొలకెత్తిన ధ్యానంతో నష్టపోయిన రైతులకు ఈ నాటికీ అతి గతి లేదనీ అన్నారు.ఇలాంటి ప్రభుత్వన్ని ఇకపై ప్రజలు చూడబోరు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి విజయం కోసం ప్రతి నాయకులు కార్యకర్త స్వచందంగా పని చెయ్యాలనీ , బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు కు మరింత చేరువ చెయ్యాలనీ చింతమనేని ప్రభాకర్ పార్టీ శ్రేణులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, ఏలూరు జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి వెంకటేశ్వర రావు పెదవేగి,ఏలూరు రూరల్ మండల పార్టీల అధ్యక్షులు బొప్పన సుధా, నంబూరి నాగరాజు, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, దెందులూరు క్లస్టర్ ఇంచార్జీ గారపాటి కొండయ్య చౌదరి, సీతంపేట క్లస్టర్ ఇంచార్జీ పరసా వెంకట రావు, పోతునురు క్లస్టర్ ఇంచార్జీ బొడ్డేటి మోహన్ బాబు, దెందులూరు గ్రామ ఉపసర్పంచ్ వేమూరి మురళి కృష్ణ, నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకురి నాని, మండల తెలుగు యువత అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ, TNSF అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్, MPTC పెనుబోయిన సేషారత్నం, సీనియర్ నాయకులు పర్వతనేని రంగారావు, లీగల్ సెల్ కార్యదర్శి కొల్లిపర భాస్కర రావు, కలపాల బుజ్జి (సత్యనారాయణ పురం బుజ్జి), వీరమాచనేని ప్రభాకర్, మైనేని శేషు బాబు, డాక్టర్ పసుమర్తి మధు, మాజీ సర్పంచ్ నూతలపాటీ అజయ్, షేక్ జహీర్ అహ్మద్ సహా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఐక్య జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో నిరసనతో దద్దరిల్లిన కలెక్టరేట్

## ఐఎంఏ అనుచిత వ్యాఖ్యలు ఉపసరించుకోవాలి

జనసముద్రం న్యూస్ మునగాల మార్చి27జర్నలిస్టులపై ఐఎంఏ వారి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఐక్య జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేటలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి సూర్యాపేట పట్టణంలో కొత్త బస్టాండ్ వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ఐక్య జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐక్య జర్నలిస్టుల సంఘం నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులను ఐఎంఏ వారు నల్ల గొర్రెలతో పోల్చడం ఖండిస్తున్నామని అన్నారు.వెంటనే వారి మాటలు ఉపసంహరించుకొని తక్షణమే జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని జర్నలిస్టుల జేఏసీ హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ లత కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు..








# వైసీపీ నుండి టీడీపీ లోకి భారీ చేరికలు

జనసముద్రంన్యూస్ మార్చి27, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. పట్టణంలోని వినాయకుడి గుట్టలో జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మరియు మాచర్ల పట్టణ టౌన్ అధ్యక్షులు కొమెర దుర్గారావు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీని వీడి టిడిపిలోకి భారీ చేరికలు జరిగాయి. సుమారు 50 ఎస్సీ కుటుంబాల వారు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరికి టీడీపీ,జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డిటీడీపీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దళితుల ఆత్మ గౌరవ సభలో పాల్గొన్న జూలకంటి బ్రహ్మారెడ్డి, పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు

**దళితవాడ కు చెందిన 40 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిక**



జనసముద్రంన్యూస్, మార్చి27, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి. కారంపూడి టూ టౌన్ లోని ఇందిరమ్మ కాలనీలో జరిగిన దళిత ఆత్మగౌరవ సభ మరియు దళిత వాడకు చెందిన 40 కుటుంబాల వారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి మాచర్ల నియోజకవర్గ జనసేన, బీజేపీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరడం జరిగింది. వారిని బ్రహ్మారెడ్డి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి నాయకులు మరియు కారంపూడి మాజీ వైస్ యంపీపి కర్ణ అమర సైదారావు, దళిత నాయకులు కారంపూడి మండల మరియు పట్టణ తెలుగుదేశం, జనసేన,బీజేపి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉచిత భోజన పొట్లాలు పంపిణీ కార్యక్రమం



ఈరోజు భారతీయ జనతా పార్టీ వారి ఆధ్వర్యంలో 28వ వార్డు 167 పోలింగ్ బూత్ రామ టాకీస్ ఏరియా యందు భారత విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా సేవా హి సంఘటన ద్వారా వృద్ధులకు, దివ్యాంగులకు ఉచిత పోషక ఆహార భోజన పొట్లాలు అందజేసినారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి జిల్లా కార్యాలయ సంస్థ గత కార్యదర్శి గుమలాపురం సత్యనారాయణ పాల్గొని చంద్రశేఖర్ ఆజాత్ యొక్క భారత స్వాతంత్రం కోసం పోరాడిన విప్లవ వీరుని జీవిత విశేషాలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో వి. రామారావు, జి. నిరంజన్, కరణ్,శ్రీమతి సత్యవతి, శ్రీమతి వినోద, శ్రీమతి కరుణ, శ్రీమతి మల్లేశ్వరి, కుమారి లహరి, శ్రీమతి విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇల్లెందుఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి మండలం జనసముద్రం మార్చి 27 కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి సమీప బంధువు పొన్నెకల్లు గ్రామానికి చెందిన గింజల నర్సిరెడ్డి- రమాదేవి దంపతుల కూతురు వర్ష- సుచన్ రెడ్డి ల వివాహం ఉషా హరి కన్వెన్షన్ హాల్, ఖమ్మం లో వైభవంగా జరిగింది ఈ వివాహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుం బూరి దయాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, కామేపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య, ఎంపీటీసీ రాం రెడ్డి జగన్నాథరెడ్డి, దమ్మాలపాటి సత్యం చల్ల మల్లయ్య, దేవ%శీ%డ్ల రామకృష్ణ,బావ్ సింగ్ జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ రంగస్థల కళాకారుల దినోత్సవం సందర్భంగా

## కళాకారుడు గుంటి పిచ్చయ్య ను ఘనంగా సన్మానించిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి



జన సముద్రం న్యూస్ మునగాల మార్చి 27మునగాల మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో ప్రపంచ రంగస్థల కళాకారుల దినోత్సవం సందర్భంగా మఠంపల్లి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ విద్యుత్ ఉద్యోగి ప్రముఖ రంగస్థల కళాకారుడు డాక్టర్ గుంటి పిచ్చయ్య ను గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలతో శాలువతో సత్కరించి. మెమోంటో బహుకరించి . పుష్పగుచ్చం అందించారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. ఒకపక్క ప్రభుత్వ విద్యుత్ ఉద్యోగిగా. ( లైన్ ఇన్స్పెక్టర్ )విదులు నిర్వహిస్తూ నటనపై మక్కువతో. ఎన్నో వందల నాటక. ప్రదర్శనలు చేసి. ఎన్నో అవార్డులను సొంతం చేసుకొని లిమ్కా బుక్ అవార్డుకు ఎంపికైన డాక్టర్ గుంటి పిచ్చయ్యను. నేడు ఇలా సన్మానించుకోవడం సంతోషాన్నిచ్చిందని. అలాగే ప్రస్తుతం సమాజంలో. రంగస్థల కళాకారులకు. సరైన గుర్తింపు లేకపోవడం బాధాకరమని. పలు అంశాలలో. వివిధ సందర్భాలలో అంటరానితనం. కుల వివక్ష సామాజిక రుగ్మతలపై. మలిదశ తెలంగాణ ఉద్యమంలో. కరోనా లాంటి విపత్కర సమయాలలో. తమ నటనలతో. అలరించి సందేశాత్మకమైన. సందేశాలు అందించి ప్రజలను చైతన్యపరిచి. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి సకల జనులను కార్మోకులను చేయడంలో వివిద రూపాలలో వివిధ సందర్భాలలో. సందర్భానుసారం. వివిధ వేషధారణలతో. జాతిని జాగృతం చేస్తున్న. కళాకారులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి అంతరించిపోతున్న రంగస్థలం కళాకారులకు ఒక ప్రత్యేక గుర్తింపుని ఇచ్చే విధంగా ప్రోత్సహించి వారికి ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి. నటనని నమ్ముకొని. దుర్భర జీవితం సాగిస్తున్న పేద కళాకారులకు. ఆపన్న హస్తం అందించాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో బొమ్మ సైదులు. బుద్ధి సురేష్ కారంగుల ఉపేందర్. బారి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## పెళ్లి కానుకను అందించిన ఘని షాహిద్

దామరచర్ల మండలం.మార్చి 27.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలోని ఎర్రనామ్ కాలనీకి చెందిన మునుకుంట్ల చిన్న రాములు వారి కుమార్తె వివాహం సందర్భంగా ఘని షాహిద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ జానీభాష మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్ చేతుల మీదుగా ఘని అన్న పెళ్లి కానుకగా 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు,పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ దామరచర్ల గ్రామంలో స్వచ్ఛంద సేవ సంస్థ ఏర్పాటు చేసి ట్రస్టు సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని అలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి నిరుపేద కుటుంబాలను మరియు పేద విద్యార్థులకు తోడ్పాటునివ్వాలని అన్నారు,ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సందాల సదానందం,షేక్ ఘనిషాహిద్,షేక్ జానీ,దేరంగుల దుర్గయ్య,శెట్టిపల్లి గౌరీ,కంభంపాటి శ్రీను,బైరం శీను,బైరం గోపి,సిగపట్ల సతీష్,వల్లపు మహేష్,దేరంగుల సత్యం,షేక్ మొహమ్మద్,మునుగోటి కాశయ్య,పెరం బాబు,పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ ను వదిలి కాంగ్రెస్లో చేరిక

### ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక


జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:27దేవరకొండ మండలంలోని పడమటి పల్లి, పాత్లవత్ తండా గ్రామ మాజీ సర్పంచ్, బీ అర్ యస్ పార్టీ కార్యకర్తలు, మాజీ ఎమ్మెల్యే రవీందర్ కుమార్ గారి వ్యవహార శైలి నచ్చక, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వంద రోజుల పాలన,సంక్షేమ పథకాలను చూసి చలించిపోయి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి గారు, మున్సిపాలిటీ చైర్మన్ అల్లంపల్లీ నర్సింహా గారు,దేవరకొండ ఎంపీపీ జాను యాదవ్ గారు,ముఖ్య నాయకులు, వివిధ సంఘాల నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ రోజున.. ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి

### అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి...! సెక్టర్ అధికారులతో చెప్పడం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మార్చ్ 27 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూర్ తహశీల్దారు కార్యాలయమునందు.. సాయంకాలం 4.00 గం,, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కోడూరు నియోజకవర్గం లోని అందరూ సెక్టార్ అధికారులవతో సమావేశం నిర్వహించదమైనది. ఈ సమావేశములో ప్రతి ఒక్క సెక్టార్ అధికారి తమ పరిధలోని అన్నీ పోలింగ్ స్టేషన్స్ తనకీ చేసి మౌలిక వసతులను పరిశీలించి పోలింగ్ రోజున ఓ టర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వుండాలని ఏమైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకురా వాలని సెక్టార్ అధికారులతో ఆదేశించదమైనది.




## మల్కాజ్ గిరి పార్లమెంట్ సన్నాహక సమావేశానికి హాజరైన ఘట్కేసర్ మున్సిపల్ ప్రజా ప్రతినిధులు



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.27) జనసముద్రం న్యూస్ తెలంగాణ భవన్‌లో జరిగిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియో జకవర్గ సన్నాహక సమావేశంలో బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. మాజీ కార్మిక శాఖ మంత్రి వర్యులు మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామా కూర మల్లారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎంత మెజార్టీ ఇచ్చారో అంత మెజార్టీ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఇవ్వాలని కోరినారు.మల్కాజ్‌గిరిలో జరిగే పోటీ కేవలం వ్యక్తుల మధ్య కాదు పోటీ మూడు పార్టీల మధ్య కేసీఆర్ నిలబడ్డారని భావించి పని చేయాలి అని చెప్పారు.ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి.కార్పొరేట్ ఎన్నికల్లో మాదిరిగానే ప్రతి ఇంటికి వెళ్లాలి. దేశంలోనే అత్యంత పెద్ద నియోజకవర్గం మల్కాజ్‌గిరి.కాబట్టి ప్రతి వాడ తిరిగి ప్రచారం చేయాలి.ఎంపి అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాలని పార్టీ ప్రజాప్రతినిధులకు నాయకులకు కార్యకర్తలకు నిర్దేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య,కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్,కోఆప్షన్ సభ్యురాలు పల్లె అరుణ,పల్లె విజయ్ పాల్గొన్నారు.

# మద్దులపల్లి లో నాసిరకంగా సిసి రోడ్ల నిర్మాణం

### పట్టించుకోని పిఆర్ అధికారులు

### జిల్లా కలెక్టర్ కు దృష్టికి తీసుకెళ్తా జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు జాల శ్రీను యాదవ్





కామేపల్లి జనసముద్రం మార్చి 27 మండలంలోని మద్దులపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణం నాసిరకంగా కొనసాగుతుందని నాణ్యత కరువైందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాల శ్రీను యాదవ్ ఆరోపించారు. బుధవారం ఆయన మద్దులపల్లి గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్లను పరిశీలించారు. పి ఆర్ ఏ ఈ సిసి రోడ్ల నిర్మాణం వద్ద ఉండకుండా పర్యవేక్షణ చేయకుండా కాంట్రాక్టర్లకు సహకరిస్తున్నారని పదికాలాలపాటు మన్నికగా ఉండాల్సిన సిసి రోడ్ల నిర్మాణంలో స్థానిక వాగుల వద్ద ఉన్న ఇసుక తీసుకొచ్చి సీసీ రోడ్ల లో వాడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా పి ఆర్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేకుంటే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. దీనిపై వీఆర్ఏఈ పి ఆర్ ఏ ఈ వాసును వివరణ కోరగా తాను ఖమ్మం కలెక్టరేట్ లో కలెక్టర్ తో మీటింగ్ లో ఉన్నానని చెప్పారు తర్వాత మాట్లాడతానని వెల్లడించారు. గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కామేపల్లి మండలంలో 2 కోట్ల 10 లక్షలు మంజూరైనాయి.కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత కరువవుతుంది.పది కాలాల పాటు ఉండవలసిన రహదారులు పది నెలలు కూడా ఉంటదో లేదో అర్థం కాని పరిస్థితి సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు.ఏ ఈ.బినామీలను పెట్టుకొని వర్కులు ఇన్స్పెక్షన్ రావడం లేదు. పర్యవేక్షణ లేదు చూసి చూడనట్లుగా ఉంటున్న అధికారులు కాంగ్రెస్ పార్టీకి చెందిన సదురు కాంట్రాక్టర్ గోపిరెడ్డి వాగు బరంతలు ఇసుక మిక్సింగ్ తో సిసి రోడ్లు వేస్తున్నారు నాణ్యత పాటించకపోవడంతో కొన్ని రోజులకే సీసీ రోడ్లు దెబ్బతింటున్నాయి ఏదో నామమాత్రంగా కాకుండా 30.40 సంవత్సరాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని నామమాత్రంగా పనులు చేసి చేతులు దులుపుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదని నాణ్యతతో కూడిన పనులు నిర్మించాలని లేనియెడల ఏ ఈ.డిఈ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు అలాగే భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ డిమాండ్ చేశారు.జాలే శ్రీను అనే వ్యక్తి ప్రశ్నిస్తున్నప్పటికీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.నీసంగతి చూస్తాం బెదిరిస్తున్నారు.ఇట్టి విషయాన్ని మా బిజెపి పార్టీ పెద్దలు దృష్టికి కూడా తీసుకెళ్లాను.

## కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన మైనార్టీ యువత



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.మార్చ్.27.వైకాపాకు చెందిన మైనార్టీ యువతకు,పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించిన రాము,మాజీ ఎమ్మెల్యే రావి మైనార్టీ సోదరుల సంక్షేమానికి చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ కట్టుబడే ఉంది.వెనిగండ్ల రాము పాయింట్స్ఇప్పుడు మార్పు రాకుంటే మరెప్పుడూ రాదు, ప్రజలకు మంచి జరగాలని తాను నిరంతరం శ్రమిస్తున్నా.ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ఎంతో ప్రత్యేకమైనవి,మన భావితరాల భవిష్యత్తు కోసం ఈ ఎన్నికల్లో టీడీపీ తప్పక గెలవాలి.జనం గెలవాలంటే.. జగన్ దిగిపోవాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీజేపీతో కలిశాం.మైనారిటీలకు ఇచ్చిన హామీలను జగన్ రెడ్డి నెరవేర్చరా?మేం గతంలో ఎన్డీయేలో ఉన్నప్పుడు మైనారిటీలకు అన్యాయం జరగలేదు. మైనార్టీ సోదరుల అభివృద్ధి కోసం చంద్రబాబు హాయంలో ఎన్నో పథకాలు అమలు చేసిన పార్టీ తెదేపా.చీప్ ట్రిక్స్‌తో ప్రజాభీష్టాన్ని తారుమారు చేయాలని అధికార పార్టీ చూస్తోంది.గుడివాడ ఎమ్మెల్యేకు స్వార్థ ప్రయోజనాలే పరమావధి,ప్రజా సంక్షేమం అభివృద్ధిపై ఎన్నడు శ్రద్ధ పెట్టలేదు. ఖబర్దార్ రోజులు లెక్కపెట్టుకో, జూన్ 4 తర్వాత ని పరిస్థితి ఏంటో చూసుకో.ముసుగు వీరుడు పరదాలు దాటి బయటకు వచ్చినట్లు,హైదరాబాద్ వాసి నాని నేటి నుండి గుడివాడ రోడ్లపై తిరుగుతున్నాడు.ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక, ఎన్నికల ప్రచారానికి రానియ్యకుండ మీడియాను బహిష్కరించారు.మైనార్టీ యువత ఎండీ బిలాల్ అహ్మద్ఎండీ.. హాజీ అహ్మద్,ఎండీ అన్సార్, ఎండి. ఇస్మాయిల్ఎండి. రఫీ, ఎస్.కె . రఫీ, ఎస్.కె .కరీముల్లా, ఎండి. జీలానీ,బి.నరేష్ ల నేతృత్వంలో మైనారిటీ యువత తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడాలి రామరాజు, టిడిపి నాయకులు షేక్ ఇబ్రహీం, షేక్ జానీ, మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ అప్డేట్ పేరిట అడ్డగోలు వసూళ్లు

### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు


GOVERNMENT OF TELANGANA
EDUCATION DEPARTMENT



జనసముద్రం జమ్మికుంట టౌన్ న్యూస్ ప్రతినిధి : 27 మార్చి ఆధార్ 12 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య. దీనిని భారతదేశంలో నివసించే వ్యక్తులు వారి వేలిముద్రలు కొద్దిపాటి వ్యక్తిగత వివరాల ఆధారంగా పొందవచ్చు. నివాసం యొక్క రుజువుగా పరిగణించబడే ఈ ఆధార్ అప్డేషన్ ఇప్పుడు కొన్ని ఎన్రోల్మెంట్ ఏజెన్సీల చేతిలో కీలుబొమ్మలా మారింది. భారత విశిష్ట ప్రాధికార గుర్తింపు సంస్థ యుఐడిఏఐ ఎవరైతే ఆధార్ పొంది 10 సంవత్సరాలు దాటుతుందో అటువంటివారు గత పది సంవత్సరాలలో ఒక్కసారి కూడా ఆధార్ డేటా అప్డేట్ చేసుకోకపోతే వారు తప్పనిసరిగా డాక్యుమెంట్ అప్డేషన్ చేసుకోవాలని వారికి మెసేజ్ ల ద్వారా సూచనలు పంపించింది. వారు దీని కొరకు ప్రూఫ్ ఐడెంటిటీ (పి ఓ ఐ), ప్రూఫ్ ఆఫ్ అడ్రస్ (పి ఓ ఏ) ఈ రెండు డాక్యుమెంట్ ప్రూఫ్ లను అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ డాక్యుమెంట్ అప్డేషన్ల ను ఆన్లైన్లో జూన్ 14, 2024 వరకు ఉచితంగా చేసుకునే వెసులుబాటును యుఐడిఎఐ కల్పించింది. అయితే ఈ ఆధార్ డాక్యుమెంట్ అప్డేషన్ ఇప్పుడు కొన్ని ఎన్రోల్మెంట్ ఏజెన్సీలకు వరంలా మారింది. ఈ డాక్యుమెంట్ అబ్డేషన్ ను కొన్ని ఎన్రోల్మెంట్ ఏజెన్సీలు క్యాష్ చేసుకుంటున్నాయనే ఆరోపణలు వినపడుతున్నాయి. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఆధార్ కోఆర్డినేటర్లు సర్వ శిక్ష అభియాన్ (ఎస్ ఎస్ ఏ) ఎన్రోల్మెంట్ ఏజెన్సీ పేరుతో మండలానికి ఒకరు చొప్పున ఆపరేటర్లను రూ 50,000 తీసుకొని రిక్రూట్ చేసుకొని, వారికి ఆధార్ కిట్టు అందించి, వారిని మండలంలోని ప్రతి గ్రామంలో గల గవర్నమెంట్ స్కూళ్లలో పది రోజుల క్యాంపులను ఏర్పాటు చేపిస్తూ, స్కూలు పిల్లలకు కాకుండా బయటి వారికి ఆధార్ కు సంబంధించిన అన్ని అప్డేషన్లను చేస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా ఆపరేటర్లు వసూలు చేసిన ప్రతి రూ లక్షలో (60:40 షేర్) రూ 60,000 రిక్రూట్ చేసుకున్న వారికి, మిగతా రూ 40,000 ఆపరేటర్లకు అనే ఒప్పందంతో పనిచేస్తున్నారనే మరో ఆరోపణలు కూడా వినపడుతున్నాయి. ఇలా జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలోని ఆపరేటర్లు గ్రామ గ్రామాన ఆధార్ అప్డేట్ క్యాంపు ల పేరుతో వసూళ్లకు పాల్పడితే ఎంత పెద్ద మొత్తం అవుతుందో దీనిలో ఎవరెవరి పాత్ర ఉందో తేల్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. డిఇఓ, ఎంఈఓ లు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు? :డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిజిస్ట్రారర్, సర్వ శిక్ష అభియాన్ ఎన్రోల్మెంట్ ఏజెన్సీ పేరుతో మండలాలలోని ప్రతి గ్రామంలో గల గవర్నమెంట్ స్కూళ్లలో పది రోజుల క్యాంపులను ఏర్పాటు చేస్తూ ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు స్కూల్ టైమింగ్స్ లతో నిమిత్తం లేకుండా ఆధార్ అప్డేషన్ చేస్తూ ఉంటే స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ, డిఈవో లు ఎంక్వయిరీ చేసి వారి వద్ద ఉన్న పర్మిషన్లను చెక్ చేసి ఒకవేళ ఉంటే వారికి పలు సూచనలు చేయాల్సింది పోయి, చూసి చూడనట్లు వ్యవహరించడం పై ప్రజలు విచారణను వ్యక్తం చేస్తున్నారు.అధికారుల పాత్ర : అన్ని మండలాలలోని గ్రామాలలో గల గవర్నమెంట్ స్కూల్లో ఆధార్ అప్డేషన్ పేరుతో 10 రోజు క్యాంపుల పేరిట ఇంత పెద్ద తతంగం జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం వెనక కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు వాటాలు పోతున్నాయనే ఆరోపణలు కోకొల్లలా వినపడుతున్నాయి. కావున ఇకనైనా ఆయా జిల్లాల అధికారులు మేల్కొని వీటిపై సమగ్ర ఆరోపణలు నిజమైతే ఆ ఎన్రోల్మెంట్ ఏజెన్సీని రద్దు చేపించి, ఆధార్ కిట్లను పరుచుకోవాలని, అలాగే పటిష్ట భద్రత ఉన్న ఎన్రోల్మెంట్ ఏజెన్సీ లతో అధికారుల పర్యవేక్షణలో ఆధార్ అప్డేషన్లు జరిగేలా అడుగులు వేయాలని ప్రజలు అభిప్రాయపడు తున్నారు.



## నూతన మున్సిపల్ వైస్ చైర్మన్ ని కలిసిన మున్నూరు కాపు జిల్లా కమిటీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చ్ 20 మున్నూరు కాపు గౌరవ సలహా దారులు మార్నేని వెంకన్న పటేల్ మానుకోట మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భంగా వారిని సత్కరించిన మున్నూరు కాపు జిల్లా కమిటీ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం శ్రీనివాస్ పటేల్, జిల్లా కార్యదర్శి చందా గోపి పటేల్, జిల్లా ప్రచార కార్యదర్శి మద్దెల రమేష్ పటేల్, జిల్లా గౌరవ సభ్యులు మూలగుండ్ల వెంకన్న పటేల్ ,ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి శ్రీనివాస్ పటేల్, జిల్లా నాయకులు మందాటి శ్రీనివాస్ పటేల్, మార్నేని కిరణ్ పటేల్, పట్టణ కార్యదర్శి కేదాసు సుధాకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు



## వలిగొండ 108 వాహనం ఆకస్మిక తనిఖీ

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వలిగొండ 108 వాహనాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.వాహన పరికరాల పనితీరు పరిశీలించారు.అత్యవసర సమయంలో వినియోగించే మెడికల్ మందులపై ఆరా తీశారు.కాల పరిమితి చెల్లిపోయిన మందులను రోగులకు ఇవ్వవద్దన్నారు.సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఈఎంఈ శివరాం ఈఎంటి గుండాల దినేష్ నరేష్ వర్మ పాల్గొన్నారు.



## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

జన సముద్రం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి,దాసరి శ్రీనివాస్, మార్చి 27 రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తాం అని పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టన పోలీస్ స్టేషన్ ఆవరణలో మంచిర్యాల జిల్లాలోని రౌడీషీటర్లలో మార్పు కోసం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) కౌన్సిలింగ్ సదస్సు నిర్వహించారు. నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గతంలో నేరాలకు పాల్పడిన నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం మరియు శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులలో ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని కావున "నేరస్థులు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోవడం అసాధ్యం" అని చట్టం ముందు అందరూ సమానులే అని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఏ నేరం చేసినా పోలీసులు గుర్తిస్తారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. నేరం చేసే ముందు, మీరు (రౌడీ షీటర్లు) మీ కుటుంబాలు మరియు పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలి అని అన్నారు. నేరాల నియంత్రణలో మీరు భాగస్వామ్యాలు కావాలి అని అన్నారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక బృందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భూ కబ్జాలు, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపీఎస్., మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు:సీఐ సురేష్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరిలో హైదరాబాద్ వరంగల్ ప్రధాన రహదారిపై సిఐ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు.ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో ఎవరైనా 50 వేలకు మించి నగదు తరలిస్తున్నట్లయితే నగదుకు సంబంధించిన ధ్రువపత్రాలు వెంటపెట్టుకొని ప్రయాణించాలని కోరారు.తనిఖీలకు పోలీసులకు సహకరి ంచాలన్నారు. ఎన్నికల కోడ్ ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గడువులోగా (సీఎంఆర్) కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాలను పూర్తి చేయాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 27ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ప్రభుత్వం సూచించిన గడువులోగా (సీఎంఆర్) కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాలను పూర్తి చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్బుధవారం నాడు, కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలపై, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్,23-24, సంవత్సరం లక్ష్యం 38.039 మెట్రిక్ టన్నులనీ ఈ లక్ష్యాలను ప్రభుత్వ సూచించిన గడువులోగా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత మిల్లర్లను ఆదేశించారు లేని పక్షంలో సంబంధిత మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఏప్రిల్ ఒకటి నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అందులో భాగంగానే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో (185) సెంటర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరుపతి సంఘం ఆధ్వర్యంలో (125) ఐకెపి ఆధ్వర్యంలో (49) జీసిసి ఆధ్వర్యంలో (7) తదితర (4) కేంద్రాలను ఏప్రిల్ 1వ తేదీన ఏర్పాటు చేయడం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని, సంబంధిత కేంద్రాలలో మౌలిక వసతులు విద్యుత్ సరఫరా, టాయిలెట్స్, టార్పాలిన్, ప్యాడి క్లీనర్స్, గన్ని సంచులు, వేయింగ్ మిషన్, తదితరు సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వం సూచించిన తేమశాతం మేరకు మ్యాచ్యుర్, చూసి ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆకాల వర్షాల కారణంగా పంట ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రస్తుతం ఎన్నికల నియమ నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ నాయకుల ద్వారా ప్రారంభోత్సవాలు చేయకూడదని, సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎక్కడ కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు.ప్రతి కేంద్రంలో వ్యవసాయ శాఖ, ఐకెపి, సహకార శాఖ, హార్టికల్చర్, సంబంధిత అధికారులు, బృందంగా ఏర్పడి కొనుగోలు చేయాలని అన్నారు.కొనుగోలు చేయుటలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు,ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, వ్యవసాయ శాఖ అధికారి హరి ప్రసాద్, డీఎస్ఓ రాజేందర్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిహెచ్ఓ మరియన్న, మిల్లర్లు వెంకటేశ్వర్లు, తదితర సంబంధిత పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ గారి ఆధ్వర్యంలో నాంపల్లి మండల వివిధ గ్రామాల సోషల్ మీడియా కోఆర్డినేర్లకు నియామక పత్రం అందజేత

### ఎన్నికైన వివిధ గ్రామాల కన్వీనర్లకు శుభాకాంక్షలు తెలిపిన నాంపల్లి మండల టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేర్ మారేపల్లి కుమార్


TELANGANA PRADESH CONGRESS COMMITTEE
SOCIAL MEDIA DEPARTMENT



జన సముద్రం న్యూస్ నాంపల్లి మార్చి 27 నల్గొండ జిల్లాలో కాంసెన్సీ నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ కోఆర్డినేర్ పెట్టిన నవీన్ గారి ఆధ్వర్యంలో నాంపల్లి మండల వివిధ గ్రామలలో నూతనంగా ఎన్నికైన సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ప్రతీ ఒకరికి పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నాంపల్లి మండల టిపిసిసి సోషల్ మీడియా కన్వీనర్ కుమార్ ఆయన మాట్లాడుతూ ఈ సోషల్ మీడియా నియామకం చాలా విలువైంది దయచేసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిత్రులందరు తమ అవకాశాలని దుర్వినియోగం చేసుకోకుండా కాంగ్రెస్ పార్టీకి నిరంతరం కృషి చేయాలనీ సోషల్ మీడియాని చిన్నచూపు చూసిన ప్రతి ఒక్కరికి మనం ఎందో నిరూపించాలని రానున్న రోజుల్లో రాజకీయంలో కీలక పాత్ర పోషించేది కేవలం సోషల్ మీడియా మాత్రమే ప్రతి ఒక్క గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా నాంపల్లి మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి సోషల్ మీడియాకు సహకరించాలని అన్నాడు. ప్రతి ఒక్క గ్రామ కోఆర్డినేర్ ఫేస్బుక్ ట్విట్టర్ ఇంస్టాగ్రామ్ వాట్సాప్ లలో చాలా యాక్టివ్ గా ఉండాలని. ప్రతి ఒక్క విలేజ్ కోఆర్డినేర్ తమ విలేజ్ సోషల్ మీడియా గ్రూపు యాడ్ చేసుకోవాలని అన్నాడు. సోషల్ మీడియాకు ఎన్నికైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపినా నాంపల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేర్ కుమార్ మారేపల్లి తెలిపారు.

## ఏలూరు జిల్లా లో కోర్టు మోనిటరింగ్ సెల్ పర్యవేక్షణ సత్ఫలిస్తాలిస్తున్న స్పీడ్ ట్రయిల్ విధానం ఎస్పీ తెలిపారు



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మర్చ 27.ఏలూరు జిల్లాలో ప్రాధాన్యత కలిగిన కేసులలో ప్రత్యేకమనటు వంటి శ్రద్ధను కనబరచి, సదరు కేసులలో ముద్దాయిలకు శిక్ష పడుట కొరకు ప్రత్యేకంగా జిల్లాలో ఏర్పాటు చేయబడిన కోర్టు మోనిటరింగ్ సెల్ ఏర్పాటు చేసిన ఏలూరు జిల్లా ఎస్.పి. శ్రీమతి మేరి ప్రశాంతి, ఐ.పి.యస్.ఈ రోజు అనగా 27.03.2024 వ తేది నాడు ఏలూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషెన్స్ జడ్జ్ గౌరవ శ్రీ చింతలపూడి పురుషోత్తమకుమార్ గారు, పెదవేగి పోలీసు స్టేషన్ క్రైమ్ నెం. 84/2016 అండర్ సెక్షన్ 302, 307, ఐ.పి.సి. కేసులో ముద్దాయి అయిన తాళ్ళూరి వెంకటేశ్వరరావు తండ్రి ఏసు, 28 సం?లు, కవ్వగుంట గ్రామము. పెదవేగి మండలం అను వానికి యావజ్జీవ కారాగార శిక్ష మరియు రూ.1000/- ల జరిమానా లను విధించినారు.కేసు యొక్క వివరాలు. 09-04-2016వ తేదీన ఫిర్యాది అయిన తాళ్లూరి రజనీ భర్త రాంబాబు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేయగా ముద్దాయి అయిన తాళ్ళూర్ వెంకటేశ్వరరావు తండ్రి ఏసు అను అతను తన భార్య అయిన తాళ్లూరి రోజా పై అనుమానంతో ఆమె తన తల్లిదండ్రుల ఇంటి వద్ద ఉండగా ముద్దాయి భార్య అయిన తాళ్లూరి రోజాను రాత్రి సుమారు 11 గంటల సమయంలో నిద్రిస్తుండగా కొబ్బరి బొండాల కొట్టే కత్తితో మెడ మీద వరకగా తాళ్లూరి రోజా అక్కడక్కడే మృతి చెందిన విషయము పై పెదవేగి పోలీసు స్టేషన్లో రిపోర్టు ఇవ్వగా, సదరు రిపోర్టును ఎఫ్.ఐ.ఆర్ క్రైమ్ నెం. 84/2016 అండర్ సెక్షన్ 302, 307, ఐ.పి.సి.గా అప్పటి పెదవేగి ఎస్ఐ వి.రామకోటేశ్వరరావు కేసు నమోదు చేసినారు. తదుపరి కేసు దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్టుచేసి అనంతరం అప్పటి సి.ఐ. అడపా నాగమురళి కోర్టులో చార్జిషీటు ఫైలు చేసినారు.ఈ కేసులో వాదోపవాదనలు, పి.పి. శ్రీ కోనే సీతారామారావు వాదనలు వినిపించి ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష పడే విధంగా సాక్ష్యులు యొక్క వాంగ్మూలమును కోర్టువారికి వినిపించినారు.ఈ కేసులు సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టి ముద్దాయికి శిక్ష పడే విధంగా సహకరించిన పెదవేగి ఇన్స్పెక్టర్ కొండవీటి శ్రీనివాస కుమార్ పెదవేగి ఎస్ఐ .వి.రాజేంద్రప్రసాద్ మరియు కోర్టు హెడ్ కానిస్టేబుల్ గారు యమ్. వాసు మరియు కోర్టులో సాక్ష్యులకు సాక్ష్యం చెప్పే విషయంలో సహకరించిన జిల్లా కోర్టు లైజన్ ఆఫీసర్ ఎ.యస్.ఐ. శ్రీమతి సిసిలి జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ అభినందించినారు.



## జిల్లా కోర్టులో ఈ సేవా కేంద్రాన్ని గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్.డి వై. చంద్రచూడ్ చే వర్చువల్ విధానం ద్వారా సాయంత్రం 5-45 నిమిషాలకు ప్రారంభోత్సవం చేసి ఆయన మాట్లాడారు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 27, ఈ- సేవా కేంద్రం ద్వారా కేసు యొక్క స్థితిగతులు, కేసుకు సంబంధించిన పూర్తి సమాచార వివరాలను సర్టిపై కాపీలను పొందవచ్చని, న్యాయవ్యవస్థలోని (12) రకాల పౌర సేవలను అత్యంత వేగంగా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఈ కేంద్రాన్ని ప్రారంభించామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి కె. మౌనిక, అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ డి .వెంకటస్వామి, ప్రభుత్వా న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు సురేష్ రెడ్డి, రవికుమార్, నగేష్ , స్పెషల్ ఫోక్సో కోర్టు పిపి పద్మాకర్ రెడ్డి, ఏజిపి ఆనంద్ కుమార్ కోర్టు సిబ్బంది మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారికి చొప్పదండి డిడివోగా అదనపు బాధ్యతలు



కరీంనగర్/చొప్పదండి(జనసముద్రం న్యూస్):

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఎల్ కృష్ణ ప్రసాద్ కు అదనపు బాధ్యతలుగా చొప్పదండి ఆస్పత్రి డిడివోగా నియమిస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న డాక్టర్ కృష్ణ ప్రసాద్ చొప్పదండి ఏరియా ఆసుపత్రి డ్రాయింగ్ అధికారి (డిడివో)గా అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు.



## బాధిత కుటుంబానికి చేయూత వెల్ఫేర్ ఆర్థిక సహాయం

చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి మున్సిపల్ పరిధిలో సిఎస్ఐ చర్చి దగ్గర కొత్తూరి హనుమమ్మ గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజు ఉదయం మరణించడం జరిగింది వారి ఆర్థిక పరిస్థితి బాగులేనందున చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ తరపున వారి దహన సంస్కారాల నిమిత్తం 3వేయిల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిట్ట కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, దూడం ఈశ్వర్, గంగు రాజు, సభ్యులు పాల్గొన్నారు